# డోన్ ఏరియా హాస్పిటల్ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి.....



విభారె న్యూస్ డోన్ మా ప్రతినిధి:-సెప్టెంబర్ 18 ఏరియా ఆసుపత్రి డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండకుండ ఉన్న సమయంలో కూడా రోగుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారు అని విద్యార్థి జేఏసీ నాయకులు డి సి హెచ్ ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ ఏరియా హాస్పిటల్ చాలా పెద్ద హాస్పిటల్ అయినప్పటికీ డాక్టర్ల కొరత చాలా ఉంది ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు నిర్లక్ష్యం వివిధ కారణాల వలన డాక్టర్లు స్పందించకపోవడం వలన హాస్పిటల్ కి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు పీజీ డాక్టర్లతోనే హాస్పిటల్ నడిపిస్తున్నారు వారికి అవగాహన ఉండి ఉండక ఏ కేసు వచ్చిన తక్షణమే కర్నూల్ కి రెఫర్ చేయడం జరుగుతుంది ఉదాహరణకు మొన్న ఒక గర్భిణీ స్త్రీ కీ సీరియస్ గా ఉంది తక్షణమే మీరు కర్నూలు హాస్పిటల్ కి వెళ్ళండి అని చెప్పడం వలన అంబులెన్స్ లో తీసుకువెళ్ళే సమయంలో ఆమె మార్గ మధ్యలోనే కాన్పు కావడం కూడా జరిగింది ఇంత దుర్మార్గమైన పరిస్థితి డోన్ ఏరియా ఆసుపత్రిలో ఏర్పడింది కనీసం ప్రథమ చికిత్స కాదు కదా ముట్టుకోవడానికి ఇబ్బంది పడుతున్నటువంటి డాక్టర్లు డోన్ ఏరియా ఆసుపత్రిలో ఉన్నారు. వీరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ విజయ్ భాస్కర్, ఏబీవీపీ రవి శేఖర్, ఎమ్ ఎస్ ఎఫ్ శివన్నా, ఎస్ ఎస్ ఎఫ్ శివశంకర్, జేఏసీ రంగా,ఆర్ ఎస్ ఎఫ్ జయరాం , పి డి ఎస్ యు పవన్, బిజెపి రామచంద్రుడు, వెంకటరమణ, సురేష్ తదితర విద్యార్థి సంఘాలనాయకులు పాల్గొన్నారు

# స్వచ్ఛ భారత్ మోడీ జన్మదినోత్సవం

## నంద్యాలో బిజెపి శుభ్రతా కార్యక్రమం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 18-ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా బిజెపి సేవా పక్షవారోత్సవం భాగంగా రోండో రోజు గురువారం ప్రదమ నంది దేవస్థానంలో శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మదు అధ్యక్షత వహించగా, మూడవ పట్టణ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.పర్యావరణ పరిరక్షణ, శుభ్రతా చైతన్యం లక్ష్యంజిల్లా అధ్యక్షుడు అభిరుచి మదు మాట్లాడుతూ, "ప్రధాన మంత్రి మోడీ గారి అభివృద్ధి పనులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల జీవితాలను మెరుగుపరిచాయి. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ, శుభ్రతా చైతన్యం పెంపొందించడమే మా లక్ష్యం. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వామ్యం కావాలి" అని అన్నారు.ప్రజల సానుకూల స్పందనబిజెపి నాయకులు, కార్యకర్తలు దేవస్థానం పరిసరాలను శుభ్రం చేసి, వ్యర్థాలను తొలగించారు. చెట్ల సంరక్షణతో పాటు పర్యావరణ అనుకూల చర్యలు చేపట్టారు. ప్రజలు కార్యక్రమానికి సానుకూలంగా స్పందించారు. శుభ్రతా కార్యక్రమాలు అక్టోబర్ 02 వరకు కొనసాగనున్నాయి.ఈ కార్యక్రమంలో అభిరుచి మదు, కసెట్టీ చంద్రశేఖర్, నిమ్మకాయలు సుధాకర్, లక్ష్మిరెడ్డి, ఉపేంద్రనాథ్ రెడ్డి, రమేష్ బాబు, నాగేశ్వర రెడ్డి, చల్లా మదు, బాలు ప్రబాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలతో ఆటలాడుతున్న రోడ్డు ఆవులు

## చర్యలేమీ లేని మున్సిపల్ అధికారులు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 18-పట్టణంలోని టెక్కే, మార్కెట్ యార్డు, ఎన్‌బిఐ కాలనీ మెయిన్ రోడ్డుతో సహా ప్రధాన రహదారులపై కొందరు యజమానులు నిర్లక్ష్యంగా వదిలేసిన ఆవులు గుంపులుగా తిరుగుతున్నాయి. పగలు, రాత్రి వేళల్లో రోడ్లపై పడుకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారితీస్తోంది.నాలుగేళ్ల క్రితం అప్పటి కమిషనర్ రవిచంద్రరెడ్డి ఆవుల యజమానులను పిలిపించి కఠిన చర్యలు చేపట్టారు. కొన్ని ఆవులను శ్రీశైలం గోశాలకు తరలించారు. అయితే ఆ చర్యలు కొద్ది రోజుల పాటు మాత్రమే నిలిచాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్టణ ప్రజలను తీవ్ర అసహనంలో పెట్టింది.ఇటీవల రాత్రివేళలో రోడ్డుపై కనిపించని ఆవులను ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో ఓ యువకుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చేరాడు. ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడం, ప్రజల భద్రతపై అవగాహన లేకపోవడం మరింత ఆగ్రహాన్ని రేకెత్తిస్తుంది.పట్టణ ప్రజలు గళమెత్తి చెబుతున్నారు ? "ప్రాణాలతో ఆట ఆడడం ఆవులను వదిలి పెట్టినవారి తప్పు, అధికారులు ఎందుకు ఏమి చేయడం లేదు?' తక్షణమే ఆవులను పట్టుకొని గోశాలకు తరలించి రోడ్ల భద్రతను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.



# పెయ్యదూడలు పుట్టే సెమెన్ సబ్సిడీలో.....





విభారె న్యూస్ డోన్ మా ప్రతినిధి:- సెప్టెంబర్ 18 గురువారం డోన్ మండల పరిధిలోని ఉడువలపాడు గ్రామంలో నాలుగు నెలలు పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ నాగరాజు సహాయ సంచాలకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ 15.09.2025 నుంచి 15.10. 2025వ తేదీ వరకు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం క్రింద పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేసే ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.కాబట్టి రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే పెయ్యదూడలు పుట్టే సెమెన్150 కే లభిస్తుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు అనంతరంగాలికుంటు వ్యాధిలక్షణాలనువివరిసూ తీవ్రమైన జ్వరం మరియు నీరసము, నోటి నుండి తీగల మాదిరిగా చొంగ కారడం, నోరు మరియు గిట్టల మధ్య పుండ్లు ఏర్పడుట,కొద్దిపాటి ఎండకు కూడా రుప్పడం,చూడి పశువులు ఇసుకపోవడం, పాల ఉత్పత్తి మరియు పని సామర్థ్యం గమనియంగాతగ్గిపోవుట, రైతులకు ఆర్థిక నష్టము,పాలు త్రాగే దూడలలో మరణాలు సంభవించుట, వైద్యం నిర్లక్ష్యంచేస్తే పశువులు చనిపోవడం జరుగుతుంది అన్నారుపశువులో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వేయించడం వల్ల వచ్చే లాభాలువ్యాధి సోకిన పాడి పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తి శాశ్వతంగా నివారించవచ్చు, వ్యాధి సోకిన మగ పశువుల్లో తగ్గే పని సామర్థ్యాన్ని పూర్తిగా అరికట్టవచ్చు, దూడల్లో మరణాలు తగ్గించి ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడుతుంది. అని వివరించారు ఈ టీకా నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు తప్పనిసరిగా వేయించాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ హెచ్ ఏ నవ్య, ఏ హెచ్ ఏ భరత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఇల్లు లేని వాడు ఉండకూడదు

## అంగీకార్ 2025 బ్రోచర్ ఆవిష్కరణ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 18-భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పట్టణ 2.0 ? అంగీకార్ 2025 బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి ఆవిష్కరించారు. గురువారం తన కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, గృహ నిర్మాణ ప్రాజెక్ట అధికారి శ్రీహరి గోపాల్ సమక్షంలో కలెక్టర్ ఈ బ్రోచర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి అర్హత గల కుటుంబానికి స్వంత ఇంటి కలను సాకారం చేయడమే ఈ పథకం ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ఆధార్, రేషన్ కార్డు కలిగి, పట్టణ గృహలబ్ధిదారుల గుర్తింపు వెబ్ పోర్టల్‌లో అర్హులుగా నిర్ధారణ పొందిన వారికి ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ఒకటిన్నర లక్ష రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు కలిపి మొత్తం రెండున్నర లక్షల రూపాయల సబ్సిడీ అందజేస్తుందని వివరించారు.దేశంలో ఒక్క అర్హుడైనా ఇల్లు లేకుండా ఉండకూడదన్న సంకల్పంతో అంగీకార్ ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ 4న ఢిల్లీలో జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమం ప్రారంభమైందని, ఈ పథకం రెండవ విడత ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంలో సెప్టెంబర్?అక్టోబర్ నెలలను "గృహ నెలలు"గా నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.అంగీకార్ ? 2025 ప్రచారంలో భాగంగా ఇల్లు లేని పేదలను గుర్తించి గృహ యజమానులుగా చేయడం, బ్యాంకు రుణ సౌకర్యం కల్పించడం, రిజిస్ట్రేషన్ చేయించడం, "ప్రధానమంత్రి సూర్య గృహ ఉచిత విద్యుత్ పథకం"లో లబ్ధిదారులను ప్రోత్సహించడం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటి అంశాలను ప్రధానంగా కొనసాగిస్తున్నామని కలెక్టర్ రాజకుమారి వివరించారు.

# జిల్లా ఫిజియోథెరపీ సంఘానికి జాతీయ పురస్కారం

## దేశంలో ఆరు జిల్లాలకు మాత్రమే గుర్తింపు

## దక్షిణ భారతదేశం నుంచి ఏకైకంగా




నంద్యాల--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 18-నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘం జాతీయ స్థాయి ఉత్తమ జిల్లా శాఖగా ఎంపికై, ఢిల్లీలో జరిగిన మూడవ జాతీయ సదస్సులో పురస్కారం అందుకుంది. ప్రజా అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు నిర్వహించినందుకు ఈ గుర్తింపు లభించింది.ఇండియా కాన్స్టిట్యూషన్ క్లబ్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ బన్సూరి స్వరాజ్, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ్ కుమార్ చేతుల మీదుగా డాక్టర్ కాటసాని శివ బాలి రెడ్డి, డాక్టర్ రోహిణి విజయ్ పురస్కారం స్వీకరించారు.సదస్సులో పుదుచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ వీరిని అభినందించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్టులు తమ పేరు ముందు "డాక్టర్" అని వాడుకోవచ్చని జాతీయ కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ యజ్ఞ శుక్ల ప్రకటించారు.డాక్టర్ శివ బాలి రెడ్డి "ఫిజియోథెరపీ చికిత్సలో సైకాలజీ పాత్ర"×పై పరిశోధన పత్రం సమర్పించగా, డాక్టర్ రోహిణి విజయ్ శాస్త్రీయ చర్చకు అధ్యక్షత వహించారు.జిల్లా సంఘ గౌరవ సలహాదారు డాక్టర్ రవికృష్ణ, సభ్యులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

# మోక్షగుండం శ్రీ ముక్తేశ్వర స్వామి వారి అనుగ్రహం పొందిన మార్కెట్ ప్రసాద్

## బ్రహ్మ కైలాసంగా ప్రసిద్ధి చెందిన పవిత్ర క్షేత్రం



-- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 18-ప్రకాశం జిల్లా, బెస్తవారిపేట మండలం, మోక్ష గుండం గ్రామంలో వెలసిన శ్రీ ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానంలోనంద్యాల మార్కెట్ ప్రసాద్ ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి అనుగ్రహం పొందారు.సంతానహీనులకు "కల్పవృక్షం"గా ప్రసిద్ధి చెందిన ఈ శైవ క్షేత్రాన్ని "బ్రహ్మ కైలాసము"గా పిలుస్తారు.ఈ సందర్భంగా వేదపండితులు మార్కెట్ ప్రసాద్ గారికి ఆశీర్వచనాలు చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలు





విభారె న్యూస్ -డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ప్యాపిలి పట్టణంలో పార్టీ కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.దాదాపు 500 బైకులు పాల్గొన్న ఈ ర్యాలీ పట్టణంలోని పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమై పాత బస్టాండ్ వరకు ఉత్సాహంగా సాగింది. అనంతరం ఎమ్మెల్యే కోట్లకు జేజేలు పలుకుతూ కేక్ కటింగ్ కార్యక్రమంలో యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి పాల్గొని ప్రజలతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో తేదేపా సీనీయర్ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, ఎద్దుల దోడ్డి ప్రభాకర్ రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు ఖాజా ఫీర్, వార్డు మెంబర్ ఎస్ కే వలి, తెదేపా నాయకులు బత్తుల రమేష్ రెడ్డి, గడ్డం రెడ్డి, ఆర్ఇ నాగరాజు, కొంగనపల్లి మధు, ప్రిన్సిపల్ మధు, రాచర్ల టిడిపి నాయకులు కట్టెల శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, నల్ల మేకల పల్లి సత్యం, రాజశేఖర్, పెద్ద పూజార్ల ప్రసాద్ రెడ్డి, రామ్మోహన్ యాదవ్, బంకు నాగేంద్ర, కోదండరామయ్య,చల్లా వీర, చల్లా అనుదిప్, చిన్న వెంకట్ రెడ్డి,భాజాపా నాయకులు దామోదర్ నాయుడు, మద్దిలేటి, తేదేపా నాయకులు కలచట్ల ప్రసాద్, జక్కసానికుట్ల జయరామయ్య, పుల్లయ్య, సుధాకర్, వెంకటేష్, బ్యాంక్ శీను, ఏనుగుమర్రి శివ శంకర్, రాము, సీతమ్మ తండా నాయక్, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పక్వానికి వచ్చిన ఉల్లిని గ్రేడింగ్ చేసి మార్కెట్ కి తీసుకుని రావాలి.ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య



విభారె న్యూస్ కర్నూలు/ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 18:- రైతులు పక్వానికి వచ్చిన ఉల్లిని గ్రేడింగ్ చేసి మార్కెట్ కి తీసుకుని రావాలని, ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు. గురువారం ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయ విక్రయాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం సంబంధిత రైతులతో ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఉల్లి స్టాక్ పాయింట్ ఎక్కువ ఉన్నందువలన రెండు రోజులు తాత్కాలికంగా ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయ విక్రయాల నిర్వహణ జరుగుతుందని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ కు 18 మంది రైతులు 1500 క్వింటాల పైగా వరకు ఉల్లిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చారన్నారు. రైతులు పక్వానికి, వచ్చిన ఉల్లిని మాత్రమే గ్రేడింగ్ చేసి మార్కెట్ కి తీసుకుని రావాలని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. రైతులు ఉల్లి పంట నాటిన 110 రోజుల తర్వాత పక్వానికి వచ్చిన తర్వాత కోత కోయాలని తక్కువ రోజుల్లో పంట కోత కోయడం ద్వార పంట సరిగ్గా ఉండదని, గిట్టుబాటు ధర సమస్యలు వస్తాయని ఇంచార్జ్ కలెక్టర్ పేర్కొన్నారు... అనంతరం మార్కెట్ యార్డ్ లో ఉల్లి పంటను తీసుకుని వచ్చిన రైతులతో ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ పంట సాగు, ఉత్పత్తి, అమ్మకాల వివరాల పై ఆరా తీశారు. అనంతరం ఉల్లి నాణ్యతను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు.. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ పంటకాలం పూర్తయిన వాటినే కోత కోయాలని, పరిమితి చెందని వాటిని కోత చేయడం ద్వారా నష్టం వాటిల్లుతుందని రైతులకు సూచించారు. రైతులు తప్పనిసరిగా ఉల్లిని ఆరబెట్టి, గ్రేడింగ్ చేసి మార్కెట్ యార్డుకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**